# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం.22/2025 తేది.05-09-2025

డియర్ కామ్రేడ్స్.

## గణేష్ నిమర్జనోత్సవ శుభాకాంక్షలతో

మన యూనియన్ 7వ అఖిల భారత సమావేశాలు వద్తాల్‌దాం, నడియాడ్ జిల్లా, గుజరాత్‌లో తేది. 23-08-2025 నుండి 26-03-2025 వరకు కా॥ ఇస్లాం అహమ్మద్ గారి అధ్యక్షతన శ్రీ లక్ష్మీనారాయణ దేవస్థాన ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడినవి. దేశం మొత్తం నుండి సుమారుగా 600లకు పైగా ప్రతినిధులు హాజరైనారు. మన రాష్ట్రం నుండి ఇద్దరు విజిటర్లతో కలుపుకొని 60 మంది ప్రతినిధులు హాజరైనారు. వీరిలో 8 మంది మహిళా కార్మికులు సమావేశాల్లో పాల్గొనడం మంచి సూచనగా భావిస్తున్నాను. నల్గొండ, వరంగల్ మరియు కరీంనగర్ జిల్లాల నుండి ఎవరు కూడా హాజరు కాలేదు. గుజరాత్ కామ్రేడ్లు చాలా నిబద్దతతో పనిచేసి సమావేశానికి హాజరైన ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా జాగ్రత్తపడ్డారు. ఇందులో కా॥ కె.ఆర్. పర్‌మార్ మరియు కా॥ ఎం.వై. హోర గార్ల పాత్ర కీలకమైనది. వారికి సర్కిల్ యూనియన్ ధన్యవాదములు తెలియజేస్తున్నది. జండావందన కార్యక్రమం తర్వాత శ్రీ లక్ష్మీనారాయణ దేవస్థాన గురువుగారి ఆశీస్సులతో సమావశాలు ప్రారంభమైనాయి. ముందుగా కా॥ అమర్‌జీత్ కౌర్, ప్రధాన కార్యదర్శి ఎ.ఐ.టి.యు.సి. ముఖ్య అతిథిగా వచ్చి సమావేశాలను ప్రారంభించారు. వారు ప్రస్తుత దేశ కాలమాన పరిస్థితులు, కార్మిక సమస్యల గూర్చి సుదీర్ఘంగా ఒక గంటకు పైగా ప్రసంగించారు. ఈ సమావేశాలకు స్నేహ, ఎ.ఐ.బి.ఎస్.ఎన్.ఎల్.ఇ.ఎ., సేవా బి.ఎస్.ఎన్.ఎల్, సనాట మరియు బి.ఎస్.ఎన్.ఎల్.యుల ప్రధాన కార్యదర్శులు హాజరై సందేశమిచ్చారు. వారికి కూడా ధన్యవాదములు తెలియజేస్తున్నాము. ఆ తరువాత మన ప్రధాన కార్యదర్శి ఏజెండాలోని అంశములపై గంటన్నరకు పైగా సవివరంగా తెలియజేశారు. ఆ తరువాత అన్ని రాష్ట్రాల కార్యదర్శులు, మరియు కొందరు ప్రతినిధులు కూడా ప్రసంగించారు. ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై మన ప్రధాన కార్యదర్శిగారు వివరణలు ఇచ్చారు. ఏది ఏమైనా ప్రతి ఒక్కరు 3వ వేజ్ రివిజన్‌ను తొందరగా సాధించాలని కోరారు. మరియు తమతమ రాష్ట్రాలలో వున్న సమస్యల గురించి తెలియజేశారు. ఆ తరువాత ఎన్నికల ప్రక్రియ జరిగింది. కా॥ సి.కె. మతివానన్ గారు ఆల్ ఇండియా అధ్యక్షులుగా, కా॥ చందేశ్వర్ సింగ్ ప్రధాన కార్యదర్శిగా మరియు కా॥ ఎ. రాజమౌళి కోశాధికారిగా ఎన్నికైనారు. మరియు కా॥ ఉత్తమ్ సింగ్ దోహన్ గారు డిప్యూటీ జనరల్ సెక్రటరీగా ఎన్నిక కాబడినారు. ఆహ్వాన కమిటీ వారు హాజరైన వారందరినీ శాలువలతో సత్కరించారు. ఈ సమావేశాల్లో ముఖ్య విషయాలపై 11 తీర్మానాలు చేయడం జరిగింది. కా॥ కె.ఆర్. ఫర్‌మార్ సర్కిల్ కార్యదర్శి గుజరాత్ గారి వందన సమర్పణతో సమావేశాలు ముగిసినవి.

2) 3వ వేజ్ రివిజన్‌పై వాస్తవాలు తెలియజేస్తున్నాను. తేది. 30-06-2025న జరిగిన సమావేశములో పొందుపరచిన విషయాలు ముఖ్యంగా 5% ఫిట్‌మెంట్ ఇచ్చుట మరియు ఎన్.ఇ.3, ఎన్.ఇ.8, ఎన్.ఇ.9, మరియు ఎన్.ఇ 10 స్కేళ్ళలో మార్పుల గూర్చి సూచనా ప్రాయంగా యూనియన్లు మేనేజ్‌మెంట్‌కు తెలియజేశారు. అప్పుడు మేనేజ్‌మెంట్ ఎలాంటి కామెంట్ చేయలేదు. కానీ తేది. 01-09-2025 న జరిగిన సమావేశంలో మేనేజ్‌మెంట్ యు టర్న్ తీసుకొని తేది. 30-06-2025 న తీసుకున్న నిర్ణయాలకు విరుద్ధంగా ఒక నూతన పంథాను తెలియజేసింది. అదేమనగా మేనేజ్ మెంట్ ప్రతిపాధించిన 2022 స్కేల్స్ మాత్రమే ఇస్తామని ఏ స్కేల్‌లో కూడా మార్పులు చేర్పులు చేయమని ఖరాకండీగా చెప్పింది. దానితో మళ్ళీ ప్రతిష్టంబన మొదలైంది. దీనికి యూనియన్ నాయకులు ఒక రోజు టైం అడిగి అందరి అభిప్రాయాలు సేకరించి తేది.03-09-2025 న మళ్ళీ వేజ్ కమిటీ సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలు తెలియజేశారు. అవి ఏమనగా, వేజ్ అగ్రిమెంట్ ప్రపోజల్‌లో 5% పిట్‌మెంట్‌ను పొందుపర్చాలని, స్టాగ్నేషన్ పోవడానికి కొన్ని స్కేల్లలో మార్పులు చేయాలని కోరగా మేనేజ్‌మెంట్ దాన్ని వ్యతిరేకించి, తాము చెప్పిందే వినాలని మరియు వేజ్ రివిజన్ డ్రాఫ్ట్

తయారు చేసిన తరువాత 2 యూనియన్లు సంతకం చేసి ఇచ్చినచో ఎగ్జిక్యూటివ్‌ల పి.ఆర్.సి. తరువాత వేజ్ అగ్రిమెంట్ చేస్తామని తెలియచేశారు. దానికి గుర్తింపు కలిగిన రెండు యూనియన్లు వ్యతిరేకించి, ఈ పద్ధతి సరికాదని మేనేజ్‌మెంట్‌కు తెలియచేశారు. ఈ విషయంపై చాలా తీవ్రస్థాయిలో చర్చలు జరిగినవి. కానీ మేనేజ్‌మెంట్‌లో మార్పు లేదు. కానీ వారు ఏమనుకున్నారో ఏమో కానీ మీరు తిరిగి తేది. 11-09-2025 న చర్చలకు రావాలని యూనియన్‌లను కోరారు. ఇది వాస్తవంగా జరిగిన పరిస్థితి. కానీ సోషల్ మీడియాలో ఎవరు ఇష్టం వచ్చినట్లుగా వారు వ్రాస్తూ, అనవసరమైన రాద్ధాంతాలు చేస్తున్నారు. ఇది మంచి పరిణామం కాదని గుర్తెరుగాలని విజ్ఞప్తి.

3) తేది. 03-09-2025న మన సర్కిల్ కౌన్సిల్ సమావేశాలు శ్రీ జి. రత్నకుమార్, సి.జి.ఎం.టి గారి అధ్యక్షతన జరిగినవి. వీరు సి.జి.ఎం.టి.గా బాధ్యత తీసుకున్న తరువాత ఇది రెండవ సమావేశం. సమావేశాలు నిర్వహించడానికి సహకరించిన వారికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియచేస్తున్నది. ఈ సమావేశాల్లో ముఖ్యంగా కొన్ని విషయాలపై చాలా సుదీర్ఘంగా చర్చించడమైనది.

I) తేది. 01-10-2000 కన్న ముందు టి.ఎస్.ఎం. వచ్చిన వారికి తేది. 01-10-2000 తర్వాత ఎన్.ఇ.పి.పి. ఇచ్చుటలో తప్పు జరిగిందని తెలియజేయగా, దానికి సంబంధించిన వివరాలన్నియూ అన్ని జిల్లాల నుండి తెప్పించామని మేనేజ్‌మెంట్ తెలియజేసింది. కానీ వాటి వివరాలు సరిగ్గా లేవు. మొత్తం 394 మంది వివరాలు వచ్చాయి. కానీ వారి పేర్లు లేవు. ఇవన్నీ కూడా పూర్తి వివరాలతో కార్పోరేట్ ఆఫీసుకు పంపించినచో వారికి న్యాయం జరుగునని తెలియజేశాము. దానికి సి.జి.ఎం. గారు స్పందిస్తూ తప్పకుండా తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

II) రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీస్ బుక్ వెరిఫికేషన్ కావాలని కోరితే అది అసంపూర్తిగానే వుంది. కావున దాన్ని వెంటనే పూర్తి చేస్తామని తెలియజేశారు.

III) రాష్ట్రంలో పెండింగలో వున్న మెడికల్ బిల్స్ అన్ని జిల్లాల నుండి (రిటైర్డ్ / వర్కింగ్) తెప్పించి వాటిని పరిష్కరిస్తామని తెలియజేశారు. దానికి కొంత సమయం పట్టునని కూడా తెలిపారు.

IV) రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న ఎన్.ఇ.పి.పి. కేసులు తొందరగా పరిష్కారం చేస్తామని తెలియజేశారు. ఇదే విధంగా బి.ఎ./ఒ.ఎ కాన్సెప్ట్ వల్ల జరుగుతున్న ఇబ్బందులను తెలియజేయగా, వాటిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. మరియు ఇ.పిఎఫ్./ జి.పి.ఎఫ్.ల ఇబ్బందుల గూర్చి తెలియజేయగా వివరాలు తెలియజేస్తే తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

V) ఎల్.జె.సి.ఎం.లను అన్ని జిల్లాలలో కార్పోరేట్ ఆఫీసుల ఆర్డర్ల ప్రకారం జరిపిస్తామని తెలియజేశారు. మరియు జిల్లాలలో వెల్ఫేర్ బోర్డు సమావేశాలు కూడా ఖచ్చితంగా నిర్వహిస్తామని తెలియజేశారు.

**జిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి:** పై తెలియజేసిన సమస్యలపై మీ మీ జిల్లాల పరిస్థితిని సర్కిల్ కార్యదర్శి గారికి వివరాలతో సహా తెలియజేయాలని కోరుచున్నాను. ఎందుకంటే ఎవరి దగ్గర కూడా సరియైన సమాచారము లేదు. ఇది మంచి పరిణామము కాదు. జిల్లా కార్యదర్శులు బాధ్యత వహించి, అన్ని వివరాలు తెలియజేయాలని కోరచున్నాను.

భవదీయుడు,

(కా॥ ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ